ముఖ్యమంత్రి పీఠానికి అవమానం రేవంత్ భాష: ఎంఎల్సీ దాసోజు శ్రవణ్

విశ్వంభర, హైదరాబాద్:
ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుని వీధి రౌడీ భాష మాట్లాడటం తెలంగాణ సంస్కృతికే అవమానమని శాసనమండలి సభ్యులు డా. దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. అధికార మదంతో సీఎం రేవంత్ రెడ్డి బూతుభాష ప్రయోగిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని విమర్శించారు. 72 ఏళ్ల వయసున్న, రాజ్యాంగ హోదా కలిగిన ప్రతిపక్ష నాయకుడు, తెలంగాణ ఉద్యమనాయకుడు కేసీఆర్ గారికి కనీస మానవ గౌరవం కూడా ఇవ్వలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని దాసోజు వ్యాఖ్యానించారు. "మనిషిని మనిషిగా గౌరవించలేని నీవు పాలన గురించి మాట్లాడటం విడ్డూరం" అని ఆయన తీవ్ర పదజాలంతో దుయ్యబట్టారు. ప్రజల సొమ్ముతో హార్వర్డ్ యూనివర్సిటీలో చదివినప్పటికీ, సీఎం నేర్చుకున్నది బూతు భాషేనని ఎద్దేవా చేశారు. "ముఖ్యమంత్రి పదవి గౌరవానికి, బాధ్యతకు ప్రతీక. కానీ ఆ పవిత్రమైన కుర్చీలో కూర్చుని బజారు భాష వాడటం ఆ పదవినే అవమానించడం" అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారిని కుల పరిమితుల్లో బంధించేందుకు ప్రయత్నించడం తెలంగాణ అస్తిత్వంపై దాడేనని, కేవలం ఓట్ల కోసం కుల ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న తీరు క్షమించరాని నేరమని దాసోజు శ్రవణ్ అన్నారు. "నీ కుల అహంకారానికి ప్రజలే త్వరలో బుద్ధి చెప్తారు" అని హెచ్చరించారు.అవినీతి, పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం బూతు రాజకీయాలకు దిగుతున్నారని విమర్శించిన దాసోజు, తెలంగాణను అభివృద్ధి రాష్ట్రం నుంచి బూతు రాజకీయాల కేంద్రంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం

చేశారు."గద్దెనెక్కినంత మాత్రాన గాడిద గుర్రం కాదు" అన్నట్లు, ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నా రేవంత్ రెడ్డి బజారు బుద్ధి మారలేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తే ప్రజల తీర్పు తప్పదని, రాజకీయ శిక్ష తప్పదని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

లాడ్జిపై పోలీసుల దాడులు

విశ్వంభర ,హయత్ నగర్:
అనుమతి లేకుండా వ్యభి చారం నిర్వహిస్తున్న ఓ లాడ్జి పై విశ్వసనీయ సమా చారం అందుకున్న పోలీ సులు దాడులు నిర్వహించి రిసెప్షనిస్ట్, కస్టమర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యల్ బి నగర్ లోని శివ గంగ కాలనీ లో ని ఏ బీ సీ స్కూల్ పక్కన ఉన్న లాడ్జి లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వ హించి రిసెప్షనిస్ట్ నారాయణ, చంపాపేట కు చెందిన అభిలాష్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి కండోమ్ లు, సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.మహిళకు విముక్తి కల్పించగా, లాడ్జి యజమాని పరారిలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

సరూర్నగర్‌లో కేజీ గంజాయి సీజ్.

విశ్వంభర, సరూర్ నగర్

సరూర్నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1.110కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారంమహమ్మద్ జహీర్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం అందడంతో అరెస్టు చేసి అతని వద్ద కేజీ 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ , పౌర సంబంధాల) హర్కల వేణు గోపాలరావు ని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన మహేశ్వరం నియోజక వర్గం రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత. ఈ సందర్భంగా రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో డివిజన్లో పార్టీ గెలుపు కై కృషి చేయాలని వేణుగోపాలరావు సూచించినట్లు పున్నా గణేష్ నేత తెలిపారు.
(విశ్వంభర, ఎల్బీనగర్)

ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి చేసి తీరుతా: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశ్వంభర, నాగోల్:
కాలనీలలో అభివృద్ధి పనులు చేస్తుంటే కొంతమంది రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ , వీరన్నగుట్ట వాసులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని పలు సమస్యల పై మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సూర్యోదయ కాలనీవాసులు మాట్లాడుతూ దాదాపు అన్ని అభివృద్ధి పనులు మీరు మంజూరు చేయడం జరిగిందని,కొన్నిచోట్ల సబ్ రోడ్ల నందు సీ.సీ.రోడ్లు మంజూరు చేయాలని కోరారు. డ్రైనేజీ రోడ్లు మంజూరు కావడం జరిగింది అని కావున వెంటనే పనులు ప్రారంభం చేయాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యోదయ కాలనీ నందు నూతన సీ.సీ.రోడ్లు మంజూరుకు తన వంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వీరన్నగుట్ట నందు పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉందని కానీ కొందరు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి పనులకు అడ్డం పడడం జరుగుతుంది

అని అన్నారు.ఏదీ ఏమైనా ఎన్ని అడ్డంకులు వచ్చిన అతి త్వరలోనే పనులు తప్పకుండా ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కాలనీవాసులు నర్సిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రఘుయాదవ్,నర్సింహారావు,ఉదయ్ రెడ్డి,నర్సింహాయాదవ్ ,కె.కె. ఎల్.గౌడ్,చిన్నయాదవ్,దనమ్మ పాల్గొన్నారు.

ఈఈ ని మర్యాద పూర్వకంగా కలిసిన చిలుక ఉపేందర్ రెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్:

సరూర్ నగర్ సర్కిల్-3 లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు ఈఈ ని డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా, వారు మాట్లాడుతూ అన్నీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తున్నామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ యాదవ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబు, భాస్కర్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, మామిడి రామకృష్ణ, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయతన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం

విశ్వంభర, సికింద్రాబాద్ :

-అడ్డగుట్టలోని శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయతన దేవాలయం ద్వితీయ వార్షికో త్సవం సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైద రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు , ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు నేత పాల్గొని మృత్యుంజయ హోమము, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యులు బొడ్డు సంతోష్, చిలువేరి రామకృష్ణ , కండ్లపల్లి సత్య భూషణం, ఆడెపు శ్రీరాములు, ఇప్పర్ పల్లి శ్రీనివాసులు, విలాసాగరం శ్రీనివాస్, గుజ్జ ప్రవీణ్, ఇప్పర పల్లి విజయలక్ష్మి, చిలువేరి మాధవి, బొడ్డు సరస్వతి, విలాసాగరం సూర్య కళ, ఎనగంటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో దారుణం..

మూడంతస్తుల భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

విశ్వంభర, హైదరాబాద్: మూడంతస్తుల భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు జిల్లా మద్దినాయనిపల్లి గ్రామానికి చెందిన అనిత (23) హైదరాబాద్‌లో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. గురువారం తాను పనిచేసే సీబీసీఐడీ కాలనీలోని ప్రైవేట్ కంపెనీ కార్యాలయ భవనం మూడో అంతస్తు నుంచి దూకింది. తీవ్రంగా గాయఐ డిన ఆమెను నిజాంపేటలోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆరోగ్య సమస్యలతో మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడి ఉండ వచ్చని ఆమె తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, మొయినాబాద్:
చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మున్సిపాలిటీలో 5, 6, 7, 8 అజీజ్‌నగర్ వార్డులలో నిర్వహించిన రోడ్‌షో , గడపగడప ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చిందా అని , 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆనాడు ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ హేనని, రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రానుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యౌ ఎడుతూ, అరిచేతిలో స్వర్గాన్ని చూపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, అవస్థలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిస్తూ,

కేసీఆర్ గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ మున్సిపాలిటీలో భారీ విజయాన్ని సాధిస్తామని సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్ట్‌లో అగ్నిప్రమాదం

విశ్వంభర, మీర్ పేట్:
మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా నుంచి బడంగ్‌పేట్ వెళ్లే ప్రధాన రహదారిపై లెనిన్ నగర్‌లో ఉన్న ఫుడ్ కోర్ట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు మీర్‌పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఫుడ్ కోర్ట్ మూసివుండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎంపీ వద్దిరాజు కేసముద్రం పట్టణంలో ఎన్నికల ప్రచారం

విశ్వంభర, కే సముద్రం:
రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, ప్రజావేదన,ప్రజారోదన పాలన అని, రెండేళ్ల నుంచి ప్రజలు ఘోసపడుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ సర్కార్ లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,ఎన్నికలకు ముందు ఆ పార్టీ నాయకులు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరట్లేదన్నారు.మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కేసముద్రంలో బీఆర్ఎస్ కేసముద్రంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సభకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సభకు మాజీ ఎంపీ మాలోతు కవిత,ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్,సాంప్రదాయేర ఇంధన వనరుల సంస్థ మాజీ ఛైర్మన్, ఎన్నికల ఇంఛార్జి వై.సతీష్ రెడ్డిలు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకాక ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తూ "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రి పదవులు ఇవ్వకుండా లంబాడీలు,మున్నూరుకాపులు,యాదవులు,రజకులకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తానని మోసం కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.అన్ని రంగాలలో అణచివేయబడుతున్న బీసీల రిజర్వేషన్ల పెంచాలని కోరుతూ

తాను పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.వాగ్దానాలు నెరవేర్చకపోగా బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి కేసముద్రం, మహబూబాబాద్ మునిసిపాలిటీల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి మహానేత కేసీఆర్ కు కానుకగా ఇద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సభలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి రంగారావు,యాకుబ్ రెడ్డి,రవిచంద్రా రెడ్డి,నారాయణ రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.స్థానికులు పెద్దసంఖ్యలో హాజరై బీఆర్ఎస్ కు అనుకూలంగా, కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

డివిజన్ లో పర్యటించిన జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

విశ్వంభర, సరూర్ నగర్:
రామకృష్ణ పురం డివిజన్ విజయపూరి కాలనీలో గత కొన్ని రోజులుగా వర్షపు నీరు , డ్రైనేజీ పొంగిపొర్లుతు దుర్భా రమైన వాసనాతో కాలని ప్రజ లకు ఇబ్బంది పడుతున్న తరు ణంలో ఎమ్మెల్యే సబితా ఇం ద్రారెడ్డి కి విన్నపం చేసిన కా లని అసోసియేషన్...ఈ సంద ర్భంగా జిహెచ్ఎంసి అధికా

రలను పర్యటన చేసి సమస్య ను పరిష్కారం చేయాలనీ కోరడంతో వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కొరకు జిహెచ్ ఎంసిఅదనపు కమిషనర్ వినయ్‌కృష్ణా రెడ్డి కాలనిలో పర్యటన చేసి త్వరలో సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు....ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డిసి శ్రీనివాస్,జిహెచ్ఎంసి అధికారులు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌పూర్‌లో సత్తా చాటిన తెలంగాణ ఫైర్ సిబ్బంది

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో జరిగిన మొదటి ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ స్పోర్ట్స్ మీట్--2026లో రాష్ట్ర అగ్నిమాపక శాఖ సిబ్బంది సత్తా చాటారు. 19 మంది సభ్యులతో కూడిన తెలంగాణ బృందం ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొని మొత్తం మూడు పతకాలను కైవసం చేసుకుంది. అద్భుత ప్రదర్శన కనబరిచిన విజేతలను తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 26 నుండి 31 వరకు ఉదయపూర్‌లోని మహారాణా ప్రతాప్ ఖేల్ గావ్ వేదికగా ఈ క్రీడలు జరిగాయి. ఇందులో వరంగల్ ఫైర్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచారు. అందులో వరంగల్ ఫైర్ స్టేషన్ కు చెందిన 40 ఏళ్ల పైబడిన విభాగంలో 5000 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెంలో రెండు కాంస్య పతకాలు సాధించారు. వరంగల్ ఫైర్ స్టేషన్ కు చెందిన ఫైర్ ఫైటర్ టెక్నికల్ జి. కుమార స్వామి 30 ఏళ్ల పైబడిన విభాగంలో 5000 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం గెలుచుకున్నారు. వీరితో పాటు బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, షాట్‌పుట్, స్టెయిర్ రన్, లాంగ్ జంప్ వంటి పలు విభాగాల్లో తెలంగాణ సిబ్బంది గట్టి పోటీని ఇచ్చారు.

క్రీడలు ఆరోగ్యానికి చిహ్నం: డీజీ విక్రమ్ సింగ్ మాన్

విజేతలను సత్కరించిన సందర్భంగా డీజీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ ఈ విజయం రాష్ట్రానికే కాకుండా విభాగానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. అగ్నిమాపక సిబ్బంది తమ విధులతో పాటు శారీరక దృఢత్వం కోసం క్రీడలను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని, ఈ గెలుపు మిగిలిన సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: సీఎం రేవంత రెడ్డి ప్రజాధనం ఖర్చు చేస్తూ మున్సిపల్ ఎన్ని కల ప్రచారం చేస్తు న్నారని తెలంగాణ జా గృతి నాయకులు గురు వారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం

లో ఫిర్యాదు చేశారు. జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్‌సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ అసిస్టెంట్ సెక్రెటరీ లింగ్యా నాయక్ కు ఫిర్యాదు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో సీఎం మిర్యాలగూడలో మీటింగ్ పెట్టారని.. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన ఆ మీటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన కోరారని పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమన్నారు. ఈ ముఖ్యమంత్రి ప్రజాధనాన్ని, అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ప్రజలను ఓటు వేయాలని కోరేందుకు పార్టీ పరంగా మీటింగ్‌లు పెట్టుకోవాలని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఇలా ప్రజలను మోసం చేసే విధానాన్ని విరమించుకోవాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లోనూ సీఎం ఇదే విధంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని.. అప్పుడు తమ సంస్థ అధ్యక్షురాలు కవిత స్వయంగా ఈసీని కలిసి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం దురదృష్టకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, నరేష్ ప్రజాపతి, కోల శ్రీనివాస్, నరేందర్ యాదవ్, మరిపెల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్ స్వప్నను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

విశ్వంభర, మేడ్చల్:
(మేడ్చల్ -మల్కాజి గిరి జిల్లా కోర్టు) కుషాయిగూడాతోటి సహచర చేవెళ్ల కోర్టు న్యాయవాది స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తు మేడ్చల్-మల్కజీగిరి బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ లు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈహత్యకు బా ధ్య లైన హంతకులను కఠినంగా

శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వాని డిమాండ్ చేస్తూ జిల్లా కోర్టు నుండి పెద్ద ఎత్తున న్యాయ వాదులు ర్యాలీ ధర్నా నిర్వహించి స్థానిక కుషాయిగూడా పోలీస్ స్టేషన్ సీఐ లెంకలా భాస్కర్ రెడ్డికి దుండగులను కఠినంగా శిక్షిచాలని పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ము లో భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరగకుండా న్యాయవాద రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్‌లి డిమాండ్ చేశారు...ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్ -మల్కజీగిరి భార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివ పంచాయతన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం

విశ్వంభర, సికింద్రాబాద్: అడ గుట్టలోని శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయతన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భం గా కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జాతీ య అధ్యక్షులు చేనేత వర్గాల చైతన్య వేదిక , పార్సిగుట్ట హుండీ దాత రాజ యోగి డాక్టర్ చిక్కా దేవ దాసు, కరుణ దంపతులు శివ

పంచాయతన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం వేడుకలలో పాల్గొని స్వామి వారి పూజ కార్యక్రమాల్లో పాల్గొని హోమాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు.